ChimataMusic.com

# కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

**చిత్రం: మైనరు బాబు (1973)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: T చలపతిరావు**

---

**పల్లవి:**

కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

ఇక తగ్గాలి మీ జోరు..

మా చేతికి వచ్చాయి తాళాలు.. మా చేతికి వచ్చాయి తాళాలు.. హుత్తెరె!!

కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

ఇక తగ్గాలి మీ జోరు..

మా చేతికి వచ్చాయి తాళాలు.. మా చేతికి వచ్చాయి తాళాలు!!

**చరణం 1:**

రోడ్డెంత బాగుంటే, మీకంత హుషారు.. దాన్నేసినోళ్ళ మీదనే ఎక్కించిపోతారు..

రోడ్డెంత బాగుంటే, మీకంత హుషారు..దాన్నేసినోళ్ళ మీదనే ఎక్కించిపోతారు..

మేమెక్కి కూర్చుంటే మీరేమైపోతారు??

మేమెక్కి కూర్చుంటే మీరేమైపోతారు??

మా పక్కనింత చోటిస్తే చాలంటారు.. హుత్తెరె!!

కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

ఇక తగ్గాలి మీ జోరు..

మా చేతికి వచ్చాయి తాళాలు.. మా చేతికి వచ్చాయి తాళాలు..

హుత్తెరె!!

## చరణం 2:

పదునైన కన్నెపిల్ల ఎదురైతే, పళ్ళికిలించి ప్రేమ పాఠాలెన్నో చెపుతారు..

పదునైన కన్నెపిల్ల ఎదురైతే, పళ్ళికిలించి ప్రేమ పాఠాలెన్నో చెపుతారు..

పెళ్ళాడమంటేనే, గొప్పోళ్ళమంటారు..

పెళ్ళాడమంటేనే, గొప్పోళ్ళమంటారు..

మా ప్రేమ ముందు బీదోళ్ళు మీరేనంటాను!!

కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

ఇక తగ్గాలి మీ జోరు..

మా చేతికి వచ్చాయి తాళాలు.. మా చేతికి వచ్చాయి తాళాలు!!

## చరణం 3:

నీ వెంట నేనొస్తే, నీ డబ్బు చూస్తాను..

నా వెంట నువ్వు వచ్చావా,లోకాన్నే చుస్తావు..

లోకాన్ని చూడందే, నువ్వు మనిషివి కాలేవు..

లోకాన్ని చూడందే, నువ్వు మనిషివి కాలేవు..

మావాడివైతే కలకాలం బతికుంటావు..  హుత్తెరె!!!!

కారున్న మైనరు.. కాలం మారింది మైనరు..

**ఇక తగ్గాలి మీ జోరు..**

**మా చేతికి వచ్చాయి తాళాలు.. మా చేతికి వచ్చాయి తాళాలు.. హుత్తెరె!!**